# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 24 జూన్, 2024 | పేజీలు : 04



2 లో

**చేనేత సమస్యలపై సీఎం దృష్టికి తీసుకెళ్తాం**

## ఊరించి.. ఉసూరుమన్పించిన వర్షాలు


మెయిన్‌లో..

## కొట్టుకుపోయిన వంతెన.. 42 గ్రామాలకు రాకపోకలు బంద్


మెయిన్‌లో..

## ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం..


మెయిన్‌లో..

## ఎమ్మెల్యే కౌశిక్‌కు లీగల్ నోటీసులు జారీ

### పలు చానళ్లు, పత్రికలకు సైతం లీగల్ నోటీసులు జారీ చేసిన అడ్వకేట్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఫ్లై యాష విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌పై నిరాధార ఆరోపణలు చేసినందుకు గాను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, టీ న్యూస్ ఛానెల్, టీ న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ జోగినపల్లి సంతోష్ కుమార్, నమస్తే తెలంగాణ దినపత్రిక చీఫ్ ఎడిటర్ తిగుళ్ల కృష్ణమూర్తి, తెలంగాణ పబ్లికేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లకు లీగల్ నోటీసులు జారీ చేసినట్లు అడ్వకేట్ ఈటోరు పూర్ణచందర్‌రావు తెలిపారు. ఫ్లై యాష్ ఎన్టీపిసి నుంచి ఉత్పత్తి అవుతుండగా వినియోగించుకోవడానికి వీలుండదని, దీనిని టెండర్ల ప్రక్రియ ద్వారా ఉచితంగా సరఫరా చేస్తారని పేర్కొన్నారు. రోడ్ల నిర్మాణానికి, బ్రిక్స్ తయారీకి ఉపయోగిస్తారని తెలిపారు. ఈ లారీలలో ఎంత ఫ్లై యాష్ పోతుందనేది అన్లోడ్ పూర్తిగా ఎన్టిపిసి మాత్రమే చూసుకుంటుందన్నారు. ఫ్లై యాష్ ఎక్కడ లోడింగ్ అవుతుందో అక్కడ అడగాల్సింది పోయి హుజురాబాద్‌లో కౌశిక్ లారీలను ఆపి మంత్రిపై ఆరోపణలు చేశారన్నారు. ఆ లారీల్లో ఓవర్ లోడ్‌తో వెళ్తుందని, ప్రతి లారీకి డబ్బులు తీసుకుంటూ పంపిస్తున్నారని మంత్రి పొన్నం పరువుకు భంగం కలిగేలా నిరాధార ఆరోపణలు చేశారన్నారు. వ్యక్తిగత కక్షతో రాజకీయంగా ఎదుర్కోలేక మంత్రి పొన్నంపై చేసిన ఆరోపణలకు గాను లీగల్ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అది ప్రసారం చేసిన టీ న్యూస్ చానెల్‌తో పాటు నమస్తే తెలంగాణ దినపత్రికకు లీగల్ నోటీసులు పంపించారు.

## ముఖ్యమంత్రిని కలిసిన గజేందర్

**ప్రజాపక్షం/నేరడిగొండ :** బోథ్ నియోజకవర్గంలోని పలు సమస్యలపై కుప్టీ ప్రాజెక్ట్,అటవీ పోడు భూముల సమస్యపై,ఆదివారం జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క,టిపిసిసి ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ ల ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని సమస్యలపై వివరించడం జరిగిందని ఆడే గజేందర్ తలిపారు.ముఖ్యమంత్రి సావధానంగా విని సమస్యలన్నిటిపై కులం కుశంగా చర్చించి పరిష్కరిద్దామని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.



## ప్రైవేటుపరం చేస్తే జంగ్ సైరన్‌మోగిస్తాం



### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హెచ్చరిక

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః**తెలంగాణకు కొంగు బంగారంలా ఆరుజిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణిని ప్రైవేటు పరం చేస్తే జంగు సైరన్ మోగిస్తామని బిఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హెచ్చరించారు. కేంద్ర మంత్రిగా పది రోజులు కాకముందే కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ద్రోహం చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఆదివారం కరీంనగర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్షలాది మంది గ్రామీణ నిరుపేదలకు జీవితాన్ని ఇచ్చి, అనేక పరిశ్రమలతో పాటు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడ్డది సింగరేణి సంస్థ అని తెలిపారు. 133 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ సంస్థలో లక్షలాది మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రముఖంగా నిలిచిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నిర్వహిస్తూ సమిష్టిగా అనేక సంవత్సరాలుగా లాభాలను ఆర్జిస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి సింగరేణిని ప్రైవేటు పరం చేయాల్సిన దుర్మార్గమైన ఆలోచనను కేంద్ర ప్రభుత్వం చేస్తోందని దుయ్యబట్టారు. ఇది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గొడ్డలిపెట్టు వంటిదన్నారు. లాబాల్లో ఉన్న సింగరేణి సంస్థలను ప్రైవేటు పరం చేయడం చాలా దారుణమన్నారు. 9 సంవత్సరాల కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఏ ఒక్క బొగ్గ గనిని ప్రైవేట్ పరం కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడిన నాయకుడన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో ఉన్న అనేక గనులతో పాటు సింగరేణి బొగ్గ గనులను వేలం వేయడానికి నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కిషన్ రెడ్డి ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణిలో ఇంచు స్థలం అమ్మినా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఇదంతా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా చేస్తున్న కుట్రగానే ఉందన్నారు. ఎనిమిది మంది బిజెపి ఎంపిలు గెలిస్తే తెలంగాణ ప్రజలకు బిజెపి ఇచ్చే తొలి రిటర్న్ గిఫ్ట్ ఇదేనా? అని ప్రశ్నించారు. అనాడు ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి వేలాన్ని వ్యతిరేకిస్తూ మోడీకి లేఖ రాసారని, ఇప్పుడు సీఎం హోదాలో రేవంత్ రెడ్డి ప్రధానికి ఎందుకు లేఖ రాయలేదని ప్రశ్నించారు. వేలంలో పాల్గొనడం అంటే బొగ్గ బావుల మీద సింగరేణి హక్కు లేదని ఒప్పుకోవడమేనన్నారు.

# సుడాలో అక్రమ నియామకాలపై విచారణ జరిపించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) లో జరుగుతున్న అక్రమ నియామకాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని సిపిఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగ పునరావాస కేంద్రంగా నాటి చైర్మన్ సుడా కార్యాలయాన్ని మార్చేశారని ఆరోపించారు. ఏడు మంది అనర్హులకు దొడ్డి దారిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు? రాష్ట్ర ప్రభుత్వం 2017లో ఏర్పాటు చేసిన శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో సెప్టెంబర్ 2023లో అప్పటి సుడా చైర్మన్ వద్ద పనిచేసే కుటుంబీకులలో 5 మంది వ్యక్తులను ఔట్‌సోర్సింగ్ ద్వారా నియామకాలకు నియమ నిబంధనలు పాటించకుండా అక్రమంగా నియమించారని ఆరోపించారు. ఈ నియామకాలకు సంబంధించి గత ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు లేకుండా నోటిఫికేషన్ లేకుండా చైర్మన్ ఎలా నియమిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ డబ్బులకు ఎలాంటి ఆడిట్ లేదని ఆరోపించారు. ఇప్పటి వరకు సుమారు 7,25,000 రూపాయలు విత్ డ్రా చేసినట్లు తెలుస్తోందన్నారు. మరో ఇద్దరికి నెలకు రూ.25 వేల రూపాయల చొప్పున సుడా జనరల్ ఫండ్ నుంచి జీతం ఇచ్చుటకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలుస్తోందన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రతినెల దాదాపు పాత 5 మందికి రూ.1లక్ష రూపాయలు నెలకు, కొత్తగా వచ్చిన 2 మందికి రూ.50 వేల రూపాయలు నెలకు మొత్తం రూ.1.50 లక్షలు నిబంధనలకు తూట్లు పొడిచి ప్రభుత్వ ధనాన్ని వృధాగా ఖర్చు చేస్తున్నారన్నారు. దీని వెనుక ఒక జిల్లాస్థాయి ఉన్నత అధికారి పాత్ర ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై దర్యాప్తుకు ఆదేశించాలని కలెక్టర్‌ను కోరారు.



## నేటి నుండి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలు

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటి స్టడి సెంటర్ ప్రభుత్వ డిగ్రి కళాశాల కాగజ్‌నగర్‌లో ప్రస్తుతం డిగ్రీ బి.ఎ,బి.కాం, బిఎస్‌సి 3వ సంవత్సరం సెమిస్టర్ 6 చదువుతున్న విద్యార్థులకు 24 సోమవారం నుండి థియరీ పరీక్షలు ప్రారంభం అవుతాయని కళాశాల కోర్డినేటర్ తూడురు దత్తాత్రేయ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్‌తో పాటు ఏదైనా ఒరిజినల్ ఐడెంటికార్డు వెంట తీసుకురావాలని, లేని పక్షంలో పరీక్షలు వ్రాయడానికి అనుమతించమని పేర్కొన్నారు.

## మరుగుదొడ్లు లేక అవస్థలే..!

**ప్రజాపక్షం/నేరడిగొండ :** మండల కేంద్రంలో నాలుగు వరుసల జాతీయ రహదారి ఏర్పడ్డ నుండి వ్యాపార రీత్యా ప్రభుత్వ కార్యకలాపాల కోసం నిత్యం వందల మంది ప్రజలు వస్తూ పోతుంటారు.మండల కేంద్రంలో ప్రజా అవసరాలైన ప్రజల మరుగుదొడ్లు లేక మహిళల ఆత్మగౌరవానికి ప్రతికగ నిలిచే మరుగుదొడ్లు మండల కేంద్రంలో ఎక్కడ కనిపించవు.ప్రభుత్వ కార్యాలయాలు మండల కేంద్రంలో ఉండడం వల్ల వివిధ పనుల రిత్యా మండల కేంద్రం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే పయాణికులు నిత్యం ప్రయాణం సాగిస్తూ ఉంటారు.అందులో పురుషులు ఎక్కడ జాగా కనబడితే అక్కడ మల,మూత్ర,విసర్జన జరిపిస్తున్నారు.కానీ మహిళా మణులకు అత్యవసరం ఏర్పడితే అవస్థలు తప్పడం లేదని వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి,ప్రభుత్వ కార్యాలయాలలో,పబ్లిక్ అవసరాలకు బస్ స్టాప్ ల వద్ద కనీసం మొబైల్ మరుగుదొడ్లనైని పెట్టాలని అంటున్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో గేదె మృతి



**ప్రజాపక్షం/నేరడిగొండ :** మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన జాదవ్ జవహర్ లాల్ గేదె షార్ట్ సర్క్యూట్ వల్ల మృతి చెందిందని తెలిపారు.గేదె యజమాని తెలిపిన వివరాల ప్రకారం కడెం వాగులో ఉన్న మోటర్ వైరు తెగిపోయి ప్రమాదవశాత్తు గేదె మేయడానికి వెళ్లి విదుత్ వైర్ తగిలి చనిపోయిందని సుమారు 50 వేల విలువ గల గేదె చనిపోయిందని తెలియజేశాడు.

## ఘనంగా బలిదాస్ దివస్



**ప్రజాపక్షం/నేరడిగొండ :** ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు,ఇద్దరు ప్రధానమంత్రులు,రెండు జాతీయ పతాకాలు ఉండలాన్ని సహించలేమని నినాదించిన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు సాబ్లే సంతోష్ సింగ్ మాట్లాడుతూ దేశం కోస ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన ఆయన వర్ధంతిని బలిదాన్ దివస్ గా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బంటు ప్రవీణ్,ధర్మపురి రాఘవులు,నాయకులు భీం రావ్,దేవ్ రావ్ లు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సమస్యలపై సీఎం దృష్టికి తీసుకెళ్తాం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర చేనేత జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సహకారంతో వారం రోజుల్లోగా సీఎం దృష్టికి తీసుకు వెళ్తామని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కామారపు మురళి అన్నారు. కరీంనగర్‌లోని కొత్తపెల్లిలో ఇటీవల చేనేత పనులు లేక ఆత్మహత్యకు పాల్పడిన బొల్లబత్తిని వెంకటేశం, సిరిమల్ల గణేష్ కుటుంబాలను ఆదివారం రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించే దిశగా వారం రోజుల్లోగా సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావని, ధైర్యంగా ముందుకు వెళ్లాలని చేనేత కార్మికులను కోరారు. పద్మశాలి జాతీయ, రాష్ట్ర సంఘం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సంఘాన్ని బలోపేతం చేసేందుకు జిల్లాల వారీగా రాష్ట్ర కమిటీ అధ్యయన బృందం పర్యవేక్షించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం చేనేతకు ప్రాధాన్యత కల్పించేందుకు సిద్ధంగా ఉందని, నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని జౌళిశాఖ మంత్రి తెలిపారన్నారు. మృతి చెందిన కుటుంబాలను రాష్ట్ర పద్మశాలి సంఘం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా అందే ప్రయోజనాలను త్వరగా వచ్చేలా కృషి చేస్తామన్నారు. జాతీయ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, పద్మశాలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మెతుకు సత్యం, రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్, చేనేత సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కందగట్ల భిక్షపతి, పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా ప్రధాన కార్యదర్శి మార్త ప్రకాష్, జిల్లా సంఘం నాయకులు స్వర్గం నర్సయ్య, వేముల చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు కమటం రాజేశం, నాయకులు పెంటి శేఖర్, పెంటి శ్రీకాంత్ తదితరులున్నారు.

## రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** తెలంగాణలో రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేయాలని రాష్ట్ర మంత్రి వర్గంలో తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురం రాజేశం ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ఇందిరాచౌక్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డితో పాటు పురం రాజేశంలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు పక్షపాత ప్రభుత్వమన్నారు. గతంలో వైఎస్సార్ హయాంలో 2014లో ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెండు లక్షల రుణమాఫీ చేస్తూ నిర్ణయం తీసుకోవడం , ప్రస్తుతం రాష్ట్రంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతాంగం యొక్క సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన మాట ప్రకారం రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏమిటో ప్రతిపక్షాలు గుర్తించాలన్నారు. అనవసరపు రాద్దాంతాలు, ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నాలను మానుకోవాలన్నారు. జిల్లా మహిళా కాంగ్రెస అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నారెడ్డి, జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ విన్నరాజ మల్లయ్య, చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొత్తం తిరుపతిగౌడ్, నాయకులు రామిడి రాజిరెడ్డి, సిరికొండ శివ ప్రసాద్, నాగుల సతీష్, వంగల విద్యాసాగర్, నూనె గోపాల్ రెడ్డి, రాజకుమార్, మాదాసు శ్రీనివాస్ తదితరులున్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం...



**ప్రజాపక్షం/మెట్ పల్లి :** రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేసినందున కాంగ్రెస్ పార్టీ కి కోరుట్ల నియోజకవర్గం రైతులు రుణపడి ఉంటారని, రైతు నాయకుడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం అన్నారు. పట్టణంలో పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద ఆదివారం, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీజీ, ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, పాలాభిషేకం చేసి టపాసులు కాల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు పక్షపాతిగా ఉంటూ ఏక మొత్తంలో, రెండు లక్షల రుణమాఫీ చేయడం ఇతర రాష్ట్రల్లో లేని విధంగా ఇక్కడ అమలు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. నియోజకవర్గం రైతుల తరపున సోనియా గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, కృష్ణా రావు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి జలపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, ఆకుల లింగారెడ్డి, యూత్ అధ్యక్షడు జెట్టి లక్ష్మణ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ మహ్మద్, సీనియర్ నాయకుడు ముఖిమ్, 7 వార్డు ఇంచార్జ్ జాకీర్, రాజ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి..

**ప్రజాపక్షం/మెట్ పల్లి :** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను, ఆదివారం బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల హక్కులకై గొంతు ఎత్తి నినాదించిన చైతన్య దీప్తి భారతీయ జన సంఘ్ ను స్థాపించి, హైందవ ఏకీకరణకు తోడ్పడిన ఉద్యమ స్ఫూర్తి ఏక్ దేశ్ మే దో విధాన్ దో ప్రధాన దో నిషా నై చలేగా అంటూ నినాదం చేశారు. జాతి జాగృతి కోసం గల మెత్తిన వ్యక్తి శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనికెల నవీన్, జిల్లా ఉపాధ్యక్షుడు సుంకెట విజయ్, కలాలి రాజిరెడ్డి, సుంకె అశోక్, సుత్తారి భూమ రెడ్డి, సాయి ప్రసాద్, అరికెల రాకేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం కప్పతల్లి ఆటలు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 25 రోజులు గడిచినప్పటికీ వర్షం రాకపోవడంతో జిల్లాలోని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కోసం మండలంలోని దస్నాపూర్ తో పాటు, మోతుగూడ గ్రామానికి చెందిన రైతులు కప్పతల్లి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం రాకపోవడంతో పొలాల్లో నాటిన పత్తి గింజలు చెడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కూడా నాటిన గింజలు మొలకెత్తలేదన్నారు. వందలాది ఎకరాల్లో గింజలు మొలకెత్తని పరిస్థితి నెలకొందని, అందుకే కప్పతల్లి ఆటలతో దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సేవలు చిరస్మరణీయం




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** వాసవి క్లబ్ సేవలు చిరస్మరణీయమని, సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుంటుందని ఆసిఫాబాద్ వాసవి క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శంకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వాసవి ఆలయంలో క్లబ్ ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా 60 మంది విద్యార్థులకు అతిథులుగా వచ్చిన ముక్త సురేష్, గుండా బాలేశ్వర్, పొలిని శంకర్ లతో కలిసి నోట్ బుక్స్ పెన్నులు అందజేయడంతో పాటు ముగ్గురు వృద్ధులకు వాకింగ్ స్టిక్, ఒక పేద వ్యాపారికి తోపుడు బండి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారికి సేవ చేయడంలో తమ క్లబ్ ఎప్పుడు ముందుంటుందన్నారు. సమాజంలోని హెచ్చుతగ్గులు తగ్గించే ప్రయత్నం నిరంతరం చేస్తున్నట్లు వివరించారు. సాటివారికి సేవ చేసే గుణాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని సూచించారు. డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల వస్తువులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి తాటిపల్లి ఆదిత్య, కోశాధికారి చిలువేరు శ్రీధర్, నాయకులు గుండా ప్రమోద్, పిన్న వివేక్, కొలిపాక వేణుగోపాల్, పుల్లూరి సంతోష్, చెట్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

# అధికారుల లోపమా, దళారుల నైపుణ్యమా.....?

## జేసిబి, టిప్పర్లతో చెరువు మట్టి అక్రమంగా రవాణా





**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం లోని తక్కలపెల్లి గ్రామ చెరువు ఎండిపోవడంతో ఇదే అదునుగా చెరువు నుండి రెండు జేసీబీ, పది టిప్పర్ల సహాయంతో పగలు రాత్రి అనే తేడా లేకుండా అనంతారం గ్రామంలోని ఇటుకబట్టీకి మట్టిని తరలిస్తున్నారనే సమాచారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గతకొద్ది రోజుల క్రితం నుంచి చెరువులో మట్టిని అక్రమంగా తరలిస్తూ యథేచ్ఛగా మట్టిని సొమ్ము చేసుకుంటున్నారు. ఇరిగేషన్ అధికారుల నుంచి రెవెన్యూ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి అక్రమ రవాణా కొనసాగిస్తున్నారని తెలిసింది. మండలంలో ఇలా మట్టి అక్రమ రవాణా కొనసాగిస్తున్న అధికారుల కండ్ల ముందటే కనిపిస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. చెరువులోని మట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవలసిన ప్రభుత్వం అధికారులు మౌనం పాటిస్తున్నారు. ఇదే అవకాశంగా చేసుకొని అక్రమ మట్టిని దర్జాగా తరలిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా సంబంధిత శాఖ అధికారులు వీరికి సహకరిస్తున్నారని పక్క సమాచారం. ఇలా గ్రామాలలోని ప్రభుత్వ చెరువులను కాపాడేది ఎవరని పలువురు మాట్లాడుకుంటున్నారు. తక్కలపెల్లి చెరువు మట్టి అక్రమంగా తరాలించానికి అ గ్రామ పెద్దమనుషులుగా చెలామణి అయ్యేవారి చేతివాటం ఉందని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. టిప్పర్లతో ఇష్టారాజ్యంగా గ్రామాలలో అతివేగంగా టిప్పర్లలు వెళ్లడంతో దుమ్ము లేచి రోడ్డు పక్కల ఇండ్లలోకి పేరుకొనిపోవడం వలన పలువురు అనారోగ్య బారినపడ్డారని స్థానికులు అన్నారు. పగలు, రాత్రితో సంబంధం మట్టి అక్రమ రవాణా చేస్తున్నారు అని తక్కలపెల్లి, అనంతారం గ్రామాల ప్రజలు అడ్డుకునే ప్రయత్నం చేయగా టిప్పర్ డ్రైవర్లు మేము రోడ్ టాక్స్ కడుతున్నాం మా ఇష్టం వచ్చినట్లు వెళతాం అని దబాయించడం గ్రామాల ప్రజలను అర్ధర్యానికి గురిచేసిందని అనంతారం గ్రామ వాట్సప్ గ్రూపులో చర్చలు కూడా నడిచాయని అనంతారం గ్రామ ప్రజలు తెలిపారు.

### పొంతన లేని సమాధానం ఇస్తున్న ఇరిగేషన్ డిఇ, ఎఇ, గ్రామ సెక్రెటరీ :

జగిత్యాల రూరల్ మండలంలోని తక్కలపెల్లి గ్రామ చెరువు ఎండిపోవడంతో ఇదే అదునుగా చెరువు నుండి రెండు జేసీబీ, దాదాపుగా పది టిప్పర్లతో మట్టిని తవ్వి అక్రమంగా గతకొద్ది రోజులుగా తరలిస్తున్నారని సమాచారం మేరకు జగిత్యాల ఇరిగేషన్ డిఇని సంప్రదించగా తదుపరి జగిత్యాల ఇరిగేషన్ ఏఈ రవాణాకు ఎలాంటి పెర్మిషన్ లేదన్నారు. ఇదే విషయంపై తక్కలపెల్లి గ్రామ సెక్రెటరీకి కాల్ చేయగా చెరువులో మట్టి తరలించడానికి పెర్మిషన్ ఉందన్నారు. ఇలా చెప్పడం అధికారుల వింతమాటలు వింతచేష్టలు ద్వారా ఎవరు లాభపడుతున్నారు, ఎవరు నష్టపోతున్నారు, అధికారుల లోపమా, దళారుల నైపుణ్యమా.....? అర్థం కావడం లేదు అని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇకనైనా జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సత్యప్రసాద్, ఉన్నతాధికారులు దీనిపై ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి. ఉన్నతాధికారులు స్పందించి తక్కలపెల్లి గ్రామ చెరువులో జేసీబీ, టిప్పర్లతో మట్టిని అక్రమంగా తరలించడం పై విచారణ జరిపి మట్టిని అక్రమ రవాణా చేసిన వారిపై వారికి సహకరించిన అధికారులపై చట్టరీత్యా కఠినచర్యలు తీసుకొని సహకరించిన అధికారులను సెస్పెండ్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### అనంతారంలోని ఇటుక బట్టీకి చెరువులోని మట్టి అక్రమ రవాణా :

జగిత్యాల రూరల్ మండలంలోని తక్కలపెల్లి గ్రామ చెరువు నుండి జేసీబీ, టిప్పర్లతో మట్టిని అక్రమంగా అనంతారం గ్రామంలోని ఇటుకబట్టీలకు గతకొద్ది రోజులుగా తరలిస్తున్నారని తెలిసిన అధికారులు అటు వైపు కన్నెత్తిచూడకపోవడం దురదృష్టకారం అని పలువురు వాపోతున్నారు. అనంతారం గ్రామంలోని ఇటుకబట్టి వద్దకు వెళ్లగా అక్కడ పోసిన మట్టి దాదాపుగా అంచనా కొన్ని లక్షలలో ఉంటుందని అ గ్రామ ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఇంత తతంగం జరుగుతున్న ఏ అధికారి కూడా చర్యలు తీసుకోకపోవడం దళారులా మోచేతి నీళ్లకు ఇరిగేషన్ డిఈ, ఏఈ, గ్రామ సెక్రెటరీ క్యూ....? అనే అనుమానాలకు దారి తీస్తుందని అ గ్రామాల ప్రజలు అనుకోవడం ప్రభుత్వ అధికారుల తీరుపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు.

## ఘనంగా ఐదు చేతుల పోచమ్మ పండుగ

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** మండలంలోని రాజుర గ్రామంలోని గ్రామ విడిసి గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఐదు చేతుల పోచమ్మ పండుగ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐదు చేతుల కోసం పండుగ నిర్వహించడం జరుగుతుందని సకాలంలో వర్షాలు పడాలని దేవతలకు పూజలు నిర్వహించడం మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని పాడిపంటలు వ్యాపారాలు అభివృద్ధి చెందాలని వేడుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీడిసి చైర్మన్ ప్రవీణ్ కుమార్ రోహిత్ నరేష్, గంగాధర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోయకుల సంఘ భవనానికి నిధులు..

**ప్రజాపక్షం/కుంటాల :** మండలంలోని ఓలా గ్రామంలో వాల్మీకి బోయ సంఘం భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ నిధులు రూ.2.50 క్షల మంజూరైన ప్రొసీడింగ్ కాపీని ఆదివారం కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి బుచన్న ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కులవృత్తిని ప్రోత్సహిస్తుందని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, జడ్పీ చైర్మన్ విజయలక్ష్మి, రాంకిషన్ రెడ్డి, ముధోల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, నారాయణ రావు పటేల్ గారికి గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు. మాజీ సర్పంచ్ కనీష్ ఫాతిమా, హైమద్ పాషా, యునుస్, ధోనికెని వెంకటేష్, దిగంబర్,గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఫోటోకి పాలాభిషేకం

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలోని మున్సిపల్‌లో విలీనియం గ్రామం 22 వార్డు పెద్దబోనాల లో ఎన్నికలలో ఇచ్చునాటి వంటి హామీలలో 200000/00 రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి కి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో 22వ వార్డ్ కాంగ్రెస్ అధ్యక్షులు భైరగోని రమేశగౌడ్ ఉపాధ్యక్షుడు లింగంపెల్లి గంగరాజు, ఎస్సి సెల్ టౌన్ ఉపాధ్యక్షుడ్ పంగ శ్రవణ్, కాంగ్రెస్ నాయకులు లింగంపెల్లి మధుకర్, కొల్లాపురం దేవరాజు, లింగంపెల్లి రాజు, పంగ రాయనర్సు, వెంకటేష్, భూమిరాజు తదితరులు పాలొన్నారు.

## ఎమ్మెల్యేకు పరామర్శ



**ప్రజాపక్షం/చందుర్తి :** గత అసెంబ్లీ ఎన్నికలలో చొప్పదండి ఎమ్మెల్యేగా గెలుపొందిన మేడిపల్లి సత్యం సతీమణి రూప దేవి నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకుని మరణించగా ఆదివారం చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాగం కుమార్ వెంట చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతపురి బాలు ఉన్నారు.

## దారి తప్పిన నెమలి

**ప్రజాపక్షం/ముత్తారం :** అడవిలో ఉండాల్సిన నెమలి జనం మధ్యకు వచ్చింది.. రెండు రోజులుగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని మాజీ సర్పంచ్ తుంగని సమ్మయ్య యాదవ్ ఇంటి పరిసర ప్రాంతాల్లో సందడి చేస్తుండగా ప్రజాపక్షం కెమెరాకు చిక్కింది. గ్రామంలో తిరుగుతున్న నెమలి గురించి కొంతమంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.అడవి నుంచి దారి తప్పి వచ్చిన నెమలి అడవి శ్రీరాంపూర్ గ్రామంలో పలు వీధుల్లో తిరుగుతూ చూపరులను ఆకట్టుకుంటోంది. మనుషుల దగ్గరకు వచ్చి నిలబడుతోంది. గ్రామస్తుల ఇండ్లపైన నడచి వెళుతుంటే వారి వెంట కొద్దిదూరం వెళ్లి ఎగిరిపోతోంది. గ్రామంలో తిరుగుతున్న నెమలిని పలువురు యువకులు తమ సెల్ ఫోన్ లో నెమలి ఫోటోలను బంధించారు.అయితే ఈ నెమలి దారి తప్పి వచ్చి ఇక్కడ చిక్కుకున్నట్లుగా ఉంది. గ్రామంలో రెండురోజులుగా నెమలి తిరుగుతున్నప్పటికీ అటవీశాఖ అధికారులు ఇప్పటివరకూ పట్టించుకోలేదు.

ఎవరిదైనా కన్ను నెమలిపై పడితే అంతే. ఇప్పటికైనా అటవీ శాఖాధికారులు స్పందించి నెమలిని పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## పోలీసు దాడులు, లాఠీచార్జ్, అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/కెరమెరి :** నీట్ పరీక్ష ఫలితాలను తక్షణమే రద్దు చేసి పరీక్షను మళ్ళీ నిర్వహించాలని కోరుతూ బిజెపి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఇంటి ముట్టడి నిర్వహించిన వివిధ విద్యార్థి యువజన సంఘాల నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తీవ్రంగా ఖండిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహకార్యదర్శి షేక్ జాఫర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అరెస్ట్ చేసిన విద్యార్థి, యువజన సంఘాల నాయకులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వల్ల దేశంలో సుమారు 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. నీట్, నెట్ పేపర్స్ లీకేజీ వల్ల నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయమంటే కేంద్ర ప్రభుత్వం తమ తప్పును కప్పి పుచ్చుకోవడం కోసం ప్రయత్నించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. నీట్, నెట్ పరీక్ష పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని, లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని, మళ్లీ పరీక్ష నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు రామ్ చందర్, లక్ష్మణ్, తిరుపతి, సాయికుమార్, గోపి పాల్గొన్నారు.

## డిసిసి ఆధ్వర్యంలో రైతుల సంబరాలు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో ఆదివారం డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు అధ్యక్షతన రైతు రుణమాఫీ ని ప్రభుత్వం ప్రకటించినందున రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ హరిరావు మాట్లాడుతూ రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని మరోసారి నిరూపించడం జరిగిందని,కాంగ్రెస్ పార్టీ 2022 వరంగల్ లో ఇచ్చిన మాటకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ ని ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయమని గత ప్రభుత్వాలు వ్యవసాయాన్ని దండగ అనే విధంగా వ్యవహరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం తోనే పండుగ అని నిరూపించడం జరిగిందని అన్నారు.ఇక రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మంత్రి మండలికి డీసీసీ అధ్యక్షుడు శ్రీ హరిరావు కి మరొకసారి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి,పీసీసీ సభ్యులు సాద సుదర్శన్ మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్ నిర్మల్ రూరల్ మండలాధ్యక్షుడు కుంట వేణుగోపాల్, భీంరెడ్డి, రాంరెడ్డి, రైతులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై పోలీస్ కళాబృందం అవగాహన



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మూఢనమ్మకాలు, మద్యపానం, రోడ్డు ప్రమాదాలు, సమాజంలో జరిగే నేరాల పైన కనువిప్పు కలిగేలా రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కళాబృందం, ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఉచితలకు ఆశతో మోసపోవద్దని ఈమెయిల్ లేదా మెసేజ్ లో సామాజిక మధ్యమాలలో ప్రకటన కనిపించిన జాగ్రత్తపడండి అని బ్యాంకులో ఎటువంటి అత్యవసర మార్గాన్ని సృష్టించి మిమ్మల్ని సైబర్ నేరగాళ్ల మోసగిస్తారని గుర్తించాలని అన్నారు. పాన్ కార్డును అప్డేట్ చేసుకోవడం కోసం క్రింది లింకును క్లిక్ చేయండి ఇలాంటి మెసేజ్లను ఎవరు కూడా స్పందించకూడదని సూచించారు. కస్టమర్ కేర్ నెంబర్ గూగుల్ లో వెతక వద్దు, మీకు లాటరీలు తగిలినాయి అని మీకు లోన్స్ వస్తాయని తక్కువ ధరలకే ఆన్లైన్లో వస్తువులు వస్తాయని ఇలా అనేక రకాలుగా మోసాలు జరుగుతున్నాయి. కాబట్టి అపరిచిత వ్యక్తుల నుండి కాల్స్ వచ్చినప్పుడు వారి నుండి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మధునయ్య, రమేష్ నాయక్, గోపాల్, రమేష్, తోపాటు పోలీస్ కళాబృందం, తోపాగు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**ప్రజాపక్షం/చిగురుమామిడి :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దైవ దర్శనార్థమై కరీంనగర్ నుంచి యాదగిరికి బయలుదేరిన ఓ ప్రైవేట్ బస్సు టూరిస్టులకు పెను ప్రమాదం తప్పింది. సుందరగిరి గ్రామంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. 7 గంటల 45 నిమిషాల ప్రాంతంలో హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తున్న లారీ అతివేగంగా దూసుకు వస్తూ యాదగిరి వెళ్తున్న ప్రైవేట్ టూరిస్టు బస్సును ఢీకొనడంతో బస్సు అద్దాలు, కుడి వైపు భాగం దెబ్బతిని పగిలిపోయాయి. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ప్రైవేట్ బస్సు డ్రైవర్ పూర్తిగా అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పిపోయింది. బస్సు డ్రైవర్ రవీందర్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ హేమంత్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఘనంగా పోచమ్మ బోనాల వేడుకలు

**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి పట్టణం లోని మాల సామాజిక వర్గం ఆద్వర్యంలో పోచమ్మ బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ బద్ధంగా ఏకరూప దుస్తులను ధరించి బోనాలను ఎత్తుకుని పురవీధుల గుండా శోభాయాత్రను నిర్వహించారు. బోనాలను వేప రెమ్మలతో పసుపు కుంకుమలతో అందంగా అలంకరింపజేశారు. మొదటి బోనం మాల సంఘం అధ్యక్షుడు గొల్ల పల్లి మోహన్ భాగ్య దంపతులు ఇంటి నుంచి బయలుదేరింది. మహిళలందరూ బోనాలను ఎత్తుకోగా బైండ్ల డప్పుల చప్పుడు, డప్పుల చప్పుడులతో ఆటపాటలతో పురవీధుల గుండా బోనాలను పోచమ్మ గుడివద్దకు తీసుకుని వచ్చి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం నాయకులు, సామాజిక వర్గం మహిళలు పాల్గొన్నారు.

## అన్నదానానికి వస్తువులు బహుకరణ

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానంలో ప్రతి రోజు భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న ఉచిత అన్నదానం కార్యక్రమానికి వస్తు సామాగ్రిని బహుకరించారు. జగిత్యాల వాస్తవ్యులు ఈఎన్‌టి వైద్య నిపుణులు సంతగిరి మధుసూధన్‌రావ్ దంపతులు ఆదివారం దేవస్థానానికి 200 పళ్లెములు, 200 గ్లాసులు విరాళంగా అందించారు. దంపతులకు దేవస్థానం పక్షాన స్వామివారి శేష వస్త్రం ప్రసాఆలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌ను కలిసిన ఇంచార్జ్ కమిషనర్



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్‌గా ఇటీవలే నియామకం అయిన బి. చిరంజీవి ఆదివారం రోజున మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ ఏఈ శరణ్ ఉన్నారు.

## మున్నూరుకాపు సంఘం అభివృద్ధి పనులకు భూమిపూజ

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘం కళ్యాణ మండపానికి అభివృద్ధి పనుల నిర్మాణం కోసం రూ.లు 50 లక్షల రూ.లు మంజూరు చేసి, ఆదివారం రోజున భూమిపూజ చేసిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్. మున్నూరు కాపు కళ్యాణ మండపానికి రూ.లు 50 లక్షల నిధులు మంజూరు చేసిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించిన మున్నూరు కాపు కుల సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ, లైశెట్టి వెంకన్న, న్యాయవాది శ్రీరాములు, హరి అశోక్ కుమార్, గోపు రాజారెడ్డి, పడాల తిరుపతి, బండారి విజయ్, కొలకాని మధూసూధన్, పుప్పాల అశోక్, చీటి లక్ష్మినారాయణ, లైశెట్టి నారాయణ, లైశెట్టి శేఖర్, అంజన్న, అయ్యోరి సుధాకర్, కూతురు శేఖర్, తీగెల అశోక్, తీగల వెంకన్న, సంగి శేఖర్, సొల్లా భీమన్న పాల్గొన్నారు.

# మతోన్మాద పాలకులతో దేశ భవిష్యత్తు అంధకారమే..

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** మతోన్మాద పాలకులు, రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఆ రాజ్యాంగ లక్ష్యాలకు విరుద్ధంగా మతోన్మాద దుశ్చర్యలకు పాల్పడడం వల్ల దేశ భవిష్యత్తు అంధకారంలో పడనుందని, కుల అణచివేత అసమానతలపై నేటి యువతరం ప్రతిఘటనకు సిద్ధం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ కోతిరాంపూర్ ముకుందలాల్ మిశ్రాభవన్‌లో కెవిపిఎస్ ఉత్తర తెలంగాణ స్థాయి సామాజిక శిక్షణ తరగతుల్లో రెండో రోజు మతం, మతోన్మాదం అనే అంశంపై ఆయన బోధించారు. కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. అనంతరం స్కైలాబ్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 25 ప్రకారం మతం వ్యక్తిగత విశ్వాసానికి పరిమితమైందన్నారు. వ్యక్తిగత విశ్వాసాలన్నింటినీ ఆర్‌ఎస్‌ఎస్ బిజెపి నాయకులతో ముడిపెడుతూ పరిపాలనలోకి దూసుకురావడం వల్ల మతోన్మాద దుశ్చర్యలు పేట్రేగిపోతున్నాయని విమర్శించారు. మత స్వేచ్ఛ, మత ప్రచారం, తమ మతం యొక్క గొప్పతనాన్ని, తమ మతం ప్రజలకు చేసే మేలు ప్రచారం




చేసుకోవడం తప్పు కాదన్నారు. కానీ పరమత ద్వేశాన్ని రెచ్చగొట్టి విద్వేషాలు నూరుపోసి అయాక ప్రజల మధ్యలో మతకలహాలు సృష్టించే దుష్ట బుద్ధి కలిగిన రాజకీయ పార్టీలు బిజెపి, ఎంఐఎం అని ఆయన విమర్శించారు. ఆ రాజకీయ పార్టీలతో దేశానికి ప్రమాదఘంటికలు పొంచి ఉన్నాయన్నారు. శాస్త్ర సాంకేతిక రంగం పెరిగిపోతున్న ఈ తరుణంలో ఇంకా మూఢ విశ్వాసాలు, మత చాందస భావాల కుల వివక్షలతో దేశం మరింత వెనుకకు నెట్టబడుతుందన్నారు. కేంద్ర బిజెపి సర్కారు ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ అమ్మడం ద్వారా దళితులు, గిరిజనలు , బలహీన వర్గాల రిజర్వేషన్లను తుంగలో తొక్క సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తుందన్నారు. దేశంలో ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు గత పదేళ్ల కాలంలో బిజెపి భర్తీ చేయలేదన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని నీతి అయోగ్ ముసుగులో నిర్వీర్యం చేస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి పనిదినాలు లేకుండా చేసి దళితుల నోటికాడి బుక్క లాగేసుకుంటుందన్నారు. మతసామరస్యం , దేశ లౌకిక విలువలు కుల వివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా నేటి యువతరం సమైక్యంగా ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘ నిర్మాణం పని పద్దతులు అనే అంశంపై కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్ బోధించగా రాష్ట్ర సహాయక కార్యదర్శి దుర్గం దినకర్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ శిక్షణ తరగతులలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పాల్గొని ముగింపు సందేశమిచ్చారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కొంపెల్లి సాగర్, రెంజర్ల ప్రవీణ్, పవార్, జితేందర్, కొండగంగాధర్, కల్లెపల్లి అశోక్, మోదుగుంపల్లి శ్రావణ్ కుమార్, కరీంనగర్ జిల్లా నాయకులు కనకరాజు, కిషోర్, కనకయ్య, జీవన్ తదితరులున్నారు.

## ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీపై హర్షం



**ప్రజాపక్షం/రామగిరి :** ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లోమాట ఇవ్వడం జరిగిందని ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి , ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్‌మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు క్యాబినెట్ మీటింగ్ లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 కల్లా పూర్తి చేస్తామని నిర్ణయంపై రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని సెంటనరి కాలనీ లో ప్రధాన చౌరస్తా లో ఆదివారం రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోడ్డ బాపు, రత్నాపూర్ రైతు వేదిక వద్ద మండల రైతు సంఘం అధ్యక్షుడు ఉడుత శంకర్ ఆధ్వర్యం లోఏ.ఐ.సి.సి అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రిదుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటాలకు లకు పాలభిషేకం నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎ.ఐ.సి.సి అగ్ర నాయకులు సోనియా గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుదిల్ల శ్రీధర్ బాబు పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి వరంగల్ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందనిఇచ్చిన మాటకు కట్టుబడి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సీఎం శ్రీ రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు క్యాబినెట్లో చర్చించి 31 వేల కోట్ల రూపాయలను తెలంగాణ రైతాంగానికి ఏకకాలంలో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడానికి క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి విధివిధానాలతో ఆగస్టు 15వ తేదీలోపల పూర్తి చేయనున్నారని తెలంగాణ రైతాంగం కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన కు నిదర్శనమని మరోసారి రుజువు చేసినందుకుగాను ప్రభుత్వానికి రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు గంట వెంకటరమణ రెడ్డి, మైదం భారతి వరప్రసాద్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, ఆర్జి శ్రీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, తీగల సమ్మయ్య,ముత్యాల శ్రీనివాస్, కాటం సత్యం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, ఎంపీటీసీలు కొప్పుల గణపతి, మహేష్, ఓర్రె సదయ్య, బంకు మల్లేష్, వేముల కనకయ్య, కుంట చక్రి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



### రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/ సుల్తానాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షాన నిలుస్తారని,రైతుల సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. కాం గ్రెస్ పార్టీ రెండు లక్షల రుణ మాఫీ ప్రకటించ డంతో ఆదివారం మండల కేంద్రం లోని తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ ఏకకాలంగా రుణ మాఫీ చేసేందుకు మంత్రివర్గం లో ఆమోదం తెలపడంతో పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ప్రజలపక్షాన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తె లుపుతున్నామని అన్నారు, ఎన్నిక లలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు పరుస్తున్నామని పేర్కొ న్నారు. రానున్న రోజుల్లో ఐదు గ్యారంటీలను పూర్తిగా అమలు పరచి ప్రజలకు సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు మినుపాల ప్రకా ష్రావు, అంతటి అన్నయ్య గౌడ్, దామోదర్‌రావు, శ్రీనివాస్, గాజుల రాజమల్లు, మహేందర్, పన్నాల రాములు, ముత్యాల రవీందర్, చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, అమీరిశెట్టి రాజలింగం, తిరుపతి, రాజయ్య, రఫీక్, కుమార్ కిషోర్, రాజు, రాజిరెడ్డి, పొన్నంచంద్రయ్యగౌడ్లతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న రెడీమిక్స్ కార్మికుడు

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** రోడ్డుపై లభించిన నగదుతో ఉన్న పర్సు ఇతర ముఖ్యమైన ధృవీకరణలను పోలీసుల సమక్షంలో పోగొట్టుకున్న బాధితుడికి అందజేసి నిజాయితీని చాటుకున్నాడు ఓ కార్మికుడు. ఆదివారం చింతకుంటలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఆదివారం ఉదయం మానకొండూర్ మండలం కొండపల్కల గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ కొత్తపల్లి మండలంలోని చింతకుంటలో ఉన్న తన కూతురు వద్దకు వెళ్లాడు. అతను వాహనంపై వెళుతున్న క్రమంలో నాలుగు వేల రూపాయల నగదుతో ఉన్న పర్సు, ఇతర ధ్రువీకరణలు, బ్యాంకు ఏటిఎం పోగొట్టుకున్నారు. నగదుతో ఉన్న పర్సు ఇతర ధృవీకరణలను పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుళ్లు కృష్ణారెడ్డి , మహేష్, అలీబేగ్‌లు పర్స్‌లో ఉన్న వివరాలను పరిశీలించి బాధితుడికి సమాచారం అందించారు. బాధితుడికి పోలీసుల సమక్షంలో పోగొట్టుకున్న పర్సు, ఇతర ధృవీకరణ పత్రాలను అందజేశారు. తనకు రోడ్డుపై లభించిన పర్స్ పోలీస్ స్టేషన్‌లో అందజేసి నిజాయితీని చాటుకున్న కార్మికుడు తిరుపతిని కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి అభినందించారు.

## వెంగళాపూర్‌లో పోచమ్మ బోనాలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల వెంగళాపూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత పెద్ద పోచమ్మ బోనాలు తీసి చెల్లించుకున్నారు. వాతావరణంలో మార్పు జరుగుతున్న వేళ గ్రామంలోని ప్రజలు అందరిని చల్లంగా చూడాలంటూ గ్రామ దేవత పోచమ్మ తల్లికి రజక సంఘం ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో నెత్తిన బోనాలతో పోచమ్మ గుడి వద్దకు ఊరేగింపుగా వెళ్లి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి నేవేధ్యం పెట్టి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు వనపర్తి తిరుపతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నిర్వహించే కార్యక్రమాన్ని గ్రామంలోని పెద్ద పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించడం జరిగింది. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆ పోచమ్మ అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు వనపర్తి తిరుపతి, సంఘం సభ్యులు రాజేందర్, శ్రీను, శంకర్, మహేష్, శ్రీను, మల్లేష్ మహిళలు పాల్గొన్నారు.

## ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి, పెంబట్ల గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పలు అభివృద్ధి పనులు పరిశీలించిన అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ సామూహిక సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. దుబ్బ రాజేశ్వర స్వామి వారికి భూదానం చేసిన ఆలయ అర్చకుడు శానకొండ కైలాసం ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోలా జమున శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, ఎంపిటిసి మాలేపు విమల సుధాకర్, మాజీ సర్పంచులు బొడ్డుపల్లి రాజన్న, ఆకుల జెమునా రాజారెడ్డి, తోడేటి శేఖర్ గౌడ్, జయ లక్ష్మారెడ్డి, ప్రసాద్‌గౌడ్, డైరెక్టర్లు రాజేందర్, మల్లయ్య, నాయకులు శ్రీనివాస్, కిష్టయ్య, రమేష్, మహేష్, ఆలయ అధికారులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీసులకు అత్యున్నత సేవా పతకాలు...

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** విధినార్వహణలో భాగంగా కష్టించి ప్రతిభ తో పనిచేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్ఠత్మకమైన పోలీస్ పతకాల కు అందుకోనున్న పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ సహృదయంతో అభినందించారు.నిర్మల్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్‌లలో,ఎఆర్,హెడ్వార్టర్స్ లో పని చేసే వారికి సేవా పతకం ను ప్రకటించారు. వారి వివరాలు ,భైంసా టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ గౌస్,కడం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్ఐ దేవు,ఎఆర్ హెడ్క్వార్టర్స్ లో విధులు నిర్వహిస్తున్న ఎఆర్‌హెచ్‌సి అంభారావు,ముధోల్ పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెచ్ సి ఉత్తమ్ తదితరులు ఉన్నారు.